గుంటూరు వార్త

# భద్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ





**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. నేడు తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపూడి గ్రామం వద్ద, ఎంఎల్ఏ క్వార్టర్స్ నుండి హైకోర్టు వైపు వెళ్లే రహదారిలో ఉన్న పరేడ్ గ్రౌండ్ లో "మన నీరు – మన భవిష్యత్తు నీటి వినియోగదారుల సంఘాల పాత్ర" అనే కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీ కృష్ణ బందోబస్తు ఏర్పాట్లను పరియవేక్షించారు. కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పోలీస్ అధికారులు చేపట్టిన భద్రతా చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 6,000 మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ రద్దీ నివారణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలు, ట్రాఫిక్ మళ్లింపు ప్లాన్, ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయబడ్డాయి. ట్రాఫిక్ పోలీసులను మోహరించి, నిరంతర పర్యవేక్షణతో వాహన రాకపోకలు సాఫీగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి ప్రయాణ మార్గంలో వివిఐపీ, వీఐపీ లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు చేపడుతున్నారు. సభా ప్రాంగణంలో అంచెల వారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, తగిన సంఖ్యలో భద్రతా సిబ్బంది మోహరింపు వంటి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అషుతోష్ శ్రీవాత్సవ, జిల్లా అదనపు ఎస్పీ, గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు, తుళ్లూరు డిఎస్పీ, తుళ్లూరు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు, తుళ్లూరు సీఐ మాతంగి శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పీకలవాగు పై సమగ్ర సర్వే నివేదికను ఇవ్వండి

## ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి పీకల వాగును పరిశీలించిన కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో మురుగు నీటి పారుదలకు కీలకమైన పీకల వాగును సమగ్రంగా సర్వే చేయించి నివేదిక అందించాలని సిటీ ప్లానర్ రాంబాబును, అదేవిధంగా పీకల వాగులో పూడికతీత పనులకు సంబంధించి ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని ఇంజనీరింగ్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు ని కమిషనర్ కే మయూరి అశోక్ ఆదేశించారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి తో కలిసి నగర కమిషనర్ కే మయూరి అశోక్ స్థానిక బ్రాడీపేట, కంకర కుంట ఆర్ యు బి, కోబాల్ట్ పేట, దేవాపురం, పీకల వాగు పరిసర ప్రాంతాలు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గుంటూరు నగరంలో అత్యంత ప్రధానమైన మేజర్ డ్రైన్ పీకల వాగు అని, ఏకల వాగు పరిసరాలు మొత్తం ఆక్రమణలకు గురైనట్టు తన దృష్టికి వచ్చిందని, ఇటువంటి ఆక్రమణల వల్ల వర్షాలు పడిన ప్రతిసారి నగరమంతా ముంపుకు గురై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు వచ్చాయని కమిషనర్ వెల్లడించారు. అందువల్ల దీనికి సంబంధించి సమగ్ర సర్వే నివేదిక, కూటికతీత ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించినట్టు తెలిపారు. పీకల వాగు చుట్టుపక్క ప్రాంతాలలో నివాసం ఉండేవారు వ్యర్థాలను, చెత్తను, పనికిరాని వస్తువులను నిరక్ష్యంగా డ్రైన్లో పడవేయవద్దని సూచించారు. ఇలా నిరక్ష్య వ్యవహారంపై కార్పొరేషన్ ఆరోగ్య శాఖ విభాగం



అధికారులు ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, అదేవిధంగా ఏ డ్రైన్లలో చెత్త వేయకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ పీకల వాగులో పూడిక తీక పోవడం వల్ల, ఆక్రమణలకు గురికావడంతో వర్షాలు పడిన ప్రతిసారి ప్రజలు మురుగులో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, మురుగునీటితో ముంపుకు గురయ్యే ప్రమాదం జరుగుతుందని వెల్లడించారు. జీఎంసి అధికారులు సమన్వయంతో సమస్యను శాశ్విత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా ప్రాంతాలలో రోడ్లను మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో సిటీ ప్లాను రాంబాబు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ వెంకటేశ్వరరావు, జీఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఆయా విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను సహించని 'కూటమి' పాలన

## వచ్చేది మా ప్రభుత్వమే.. వడ్డీతో సహా చెల్లిస్తాం

## వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి

**గుంటూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జంగిల్‌రాజ్ నడుస్తోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని వైఎస్సార్సీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఒక భయానక వాతావరణంలో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని దుయ్యబట్టారు. బుధవారం ఆయన గుంటూరులో పర్యటించారు. టిడిపి శ్రేణులు విధ్వంసం చేసిన, గుంటూరులోని మాజీ మంత్రి వైఎస్సార్సీ నేత అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. రాంబాబు నివాసం, కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అంబటి నివాసంపై తాజాగా జరిగిన దాడి సంఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబటి



రాంబాబు భార్య, కుమార్తెలు, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అధైర్యపడొద్దని, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జంగిల్‌రాజ్ సాగుతోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. భయానక వాతావరణంలో రాష్ట్రాన్ని పాలిసున్నారని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మాజీ మంత్రి అంబటి విషయంలో జరిగింది అయితనేమీ, అలాగే జోగి రమేష్ ఇంటిపై దాడి, విడదల రజనీ, బొల్లా బ్రహ్మనాయుడు మీద దాడి.. ఇవన్నీ కొన్ని ఘటనలు జరిగాయన్నారు. అంబటి రాంబాబు, విడదల రజనీ, కాకాని గోవర్ధనరెడ్డి, భూమన కరుణాకరరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు ..వీరంతా చేసిన తప్పేంటి అని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా అబద్ధాలతో కూడిన ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంచేశారన్నారు. పవిత్రమైన తిరుమల స్వామివారి ప్రసాదంలో జంతువుల కొవ్వు ఉందని, పంది కొవ్వు ఉందని, చేప నూనె కలిసిందంటూ దుష్ప్రచారం చేశారనానరు. చంద్రబాబునాయుడు, ఆయన కుమారుడు లోకేష్, పవన్ కళ్యాణ్ ఉద్దేశ్యపూర్వకంగా వెంకటేశ్వరస్వామి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా భయం, భక్తిలేకుండా రాజకీయాల కోసం దేవుడిని వాడుకుంటున్నారని జగన్ దుయ్యబట్టారు. వారు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని, ఎన్డీడిబి, ఎన్డీఆర్ఐ రెండు ల్యాబ్‌లు కేంద్ర ప్రభుత్వానికి చెందినవే అని అనానరు. ఆ రెండు ల్యాబ్‌లు వీరు పంపించిన నెయ్యిని పరీక్షించటం జరిగిందన్నారు. ఆనెయ్యిలో జంతువుల కొవ్వు కానీ, పంది కొవ్వు కానీ, చేపనూనె వంటి అవశేషాలు లేవని సర్టిఫికెట్ ఇచ్చారని జగన్ పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగానే సిబిఐ, సిట్ చార్జి షీట్ వేసిందన్నారు. ఒకవేళ నిజంగా తప్పు చేసిన ఉంటే, ఆ చార్జిషీట్‌లో వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడినడ పేర్లు ఎందుకు లేవని ప్రశ్నించారు. వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎందుకంటే వారు తప్పుచేయలేదన్నారు సిబిఐ ఎందుకు వచ్చిందని, సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారని అనానరు. కేసులో నిజానిజాలు నిగ్గుతేల్చాలని, సిబిఐ దర్యాప్తు చేసి వాస్తవాలు వెల్లడించిందన్నారు.

**ప్రశ్నించే గొంతులను సహించటం లేదు:**

సిఎం చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే, గట్టిగా నిలదీస్తే సహించటం లేదన్నారు. అంబటి రాంబాబు మీద దాడి చేశారన్నారు. ఆరోజున ఉదయం గుడికి వెళ్లి పూజ చేసి వస్తుంటే. ఆ మార్గంలో కర్రలు పట్టుకుని, పోలీసులు సమక్షంలోనే రాంబాబును అడ్డగించాలని చూశారన్నారు. పోలీసులను పక్కన పెట్టుకుని కర్రలతో రాంబాబు కారును అడ్డగించి, కారుపై దాడిచేశారన్నారు. ఇంకా ఆయిన్న భూతులు తిట్టి ఆయన కారుపై దాడిచేస్తే.. రాంబాబు స్పందించారని జగన్ వెల్లడించారు. తన ఒక్కడి మీద అంత మంది దాడిచేస్తే, తన కారును అడ్డగిస్తే.. బూతులు తిడిఏ .. ఆయన స్పందించారన్నారు.. ఆ సందర్భంలో ఆయన నోటి నుంచి కాస్త కటువైన పదం దొర్లిందని, ఒకవైపు ఆయన కారుపై దాడి, మరోవైపు బూతులు తిట్టటంతో ఆయన కాస్త గట్టిగా స్పందించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, మనుషులతో వచ్చి విధ్వంసం సృష్టించారన్నారు. 5 కార్లను ధ్వంసం చేశారని, అంబటి నివాసంలో, కార్యాలయంలో అన్నీ పగలగొట్టారన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త సాక్షత్తూ అంబటి రాంబాబు కార్యాలయాన్ని పగలగొట్టారని, అంతేకాకుండా కార్యాలయానికి నిప్పుపెట్టారని దుయ్యబట్టారు.

**అంబటిపై హత్యాయత్నం కాక మరేంటి?:**

ఇది హత్యాయత్నం కాక మరేంటని జగన్ ప్రశ్నించారు. పోలీసులు కూడా ఈ కుట్రలో భాగస్వాములు కాదా? అని అన్నారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే. ఇంత విధ్వంసం జరిగేదా? అంటూ జగన్ నిలదీశారు. ఇక్కడికి



ఎస్పీ కార్యాలయం ఉందని, కూతవేటు దూరంలో డిజిపి కార్యాలయం ఉందన్నారు. అక్కడ బెటాలియన్ ఉంటుందన్నారు. మా పార్టీ నాయకులు ఏ అధికారికి ఫోన్‌చేసినా ఎవరూ ఎత్తలేదన్నారు. మరి ఇది కుట్ర కాదా? అంటూ జగన్ ప్రశ్నించారు. ఇది ధర్మమా? న్యాయమా? అని నిలదీశారు. అంబటి రాంబాబును అరెస్టు చేశారని, దానికి కారణం చంద్రబాబును తిట్టినందుకు అని చెప్పారన్నారు. మరి అంబటి నివాసం, కార్యాలయంపై దాడి చేసి 5 కార్ల ధ్వంసం చేస్తే ఏం చేశారన్నారు. ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్తను ఏం చేయలేదని, స్టేషన్ బెయిల్ ఇప్పించి పంపించివేశారన్నారు.

తప్పులన్నీ చంద్రబాబు చేస్తున్నారని, కేసులు మాత్రం మా పార్టీ వారిపైపెడుతున్నారని జగన్ దుయ్యబట్టారు. చంద్రబాబు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని సిబిఐ క్లీన్‌చిట్ ఇచ్చినా.. చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పకుండా చేస్తుంది ఏంటని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇంటింటికీ బాండ్లు ఇచ్చి, సూపర్ సిక్స్ , సూపర్ సెవెన్ అంటూ హామీలిచ్చి.. ఏవీ చేయకుండా అన్నీ చేశామని సిగ్గులేకుండా చెబుతున్నారని, ఎవరనా ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వచ్చేది మా ప్రభుత్వమే: వడ్డీతో సహా చెల్లిస్తాం :**

ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని, మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని జగన్ పేర్కొన్నారు. మాజీ మంత్రి , కాపుకుల టైగర్ అంబటి రాంబాబును నల్లపాడు స్టేషన్‌లో పట్టాభిపురం సిఐలు దారుణంగా కొట్టారని అన్నారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని, అన్నింటిపై విచారణ జరిపిస్తామని, వారందరికీ వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. మా ప్రభుత్వం వచ్చాక అన్ని లెక్కలు తేలుస్తామని జగన్ హెచ్చరించారు. విషపూరిత విత్తనాలు నాటటం ఆపాలని, రేపు మా కార్యకర్తలు స్పందిస్తే.. ఏమవుతుందో ఆలోచించండి.. అని జగన్ ఉద్వేగ పూర్వక ప్రసంగం చేశారు. చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు కూడా పిలుపునిస్తామన్నారు. మేం భయపడతామనుకుంటే చంద్రబాబు మూర్ఖుడే అని, వైఎస్సార్సీ శ్రేణులు నాలుగింతలు రెచ్చిపోయి 'కూటమి' ప్రభుత్వాన్ని పెకిలించి వేస్తారని జగన్ హెచ్చరించారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఆర్‌జె చంద్రశేఖర ఆజాద్



**గుంటూరు వెస్ట్, జనవరి 4,ప్రభాతవార్త:** పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో త్వరలో జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లను ఆర్ జె సి చంద్రశేఖర ఆజాద్ బుధవారం ఉదయం ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తో కలిసి దేవస్థానంలో ఏర్పాటు చేస్తున్న శివరాత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను తాగునీరు మజ్జిగ పాలు సరఫరా పాయింట్లను పరిశీలించారు. మహాశివరాత్రి రోజున తెల్లవారుజామున మూడు గంటల నుండి భక్తులకు సాధారణ దర్శనాలు అందుబాటులోకి రావాలని ప్రతి భక్తులకి స్వామివారి దర్శనం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వీఐపీలు స్వామివారి దర్శనానికి వచ్చిన సమయంలో తగు ఏర్పాటు చేయాలని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ కు సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆర్ జె సి సూచించినట్లు లీలా కుమార్ తెలిపారు

# దూరవిద్య పరీక్షలకు ప్రత్యేక తనిఖీ బృందం

## - కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** ఏఎన్‌యు



దూరవిద్య పరీక్షలకు ప్రత్యేక తనిఖీ బృందాన్ని నియమించినట్లు దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ పేర్కొన్నారు. ఈ బృందం బుధవారం గుంటూరులోని గోరంట్లలో ఉన్న ఒక పరీక్షా కేంద్రాన్ని సందర్శించిందన్నారు. అక్కడ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి విద్యార్థుల హాల్ టికెట్‌లు తనిఖీ చేశారు. అలాగే నకిలీ విద్యార్థులు, సెల్‌ఫోన్ రైటింగ్, స్టడీమెటీరియల్ రైటింగ్ వంటి వాటిని క్షుణ్ణంగా తనిక్షీ చేశారు. అనంతరం పరీక్షలు సజావుగా, నిబంధనల ప్రకారం జరుగుతున్నాయనే సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత దూరవిద్య పరీక్షల నిర్వహణలో భాగంగా అబ్జర్వర్‌ల నుంచి సమాచారం తెప్పించుకుని సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో పొదిలి పరీక్షా కేంద్రాన్ని రద్దు చేసినట్లు గుర్తుచేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు.

# నేతన్నల హామీలను నెరవేర్చుతున్నాం

## రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి సవిత

**మంగళగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** చేనేతలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం ఏపీ పద్మశాలీ సంఘం, చేనేత సంఘ ప్రతినిధులు వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిశారు. మగ్గం నేతన్నలకు 200



యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాల పాలనలోనే చేనేతకు స్వర్ణయుగమన్నారు. ఆనాడు ఎన్టీఆర్... నేతన్నలకు అండగా నిలిచారన్నరా. నేడు సీఎం చంద్రబాబునాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నార న్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో నేతన్నల కష్టాలను మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా చూశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, చేనేతలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నారన్నారు. నేతన్నలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం రాయితీ అందజేస్తున్నామన్నారు. జనవరిలో చేనేత సహకార సంఘాలకు రూ.7 కోట్ల బకాయిలు అందజేశామని, రూ.1.67 కోట్ల త్రిఫ్ట్ నిధులు ఆయా బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమల్లోకి రానుందన్నారు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయనున్నామన్నారు. ఈ పథకం వల్ల 1,03,454 కుటుంబాల్లో నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూరనుందన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకాయంలో టెక్స్ టైల్స్ పార్కులు, మెగా క్లస్లర్లు, క్లస్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వం, సీఎ చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు ఏపీ పద్మశాలీ సంఘ ప్రతినిధులు మంత్రి సవితను కలిసి, పలు సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. వచ్చే ఏప్రిల్ 26న మంగళగిరిలో పద్మశాలీ రాష్ట్ర మహా సభ నిర్వహించనున్నామని, ఆ సభలో పాల్గొనాలని మంత్రి సవితను ఆహ్వానించారు. ఇందుకు మంత్రి సవిత సుముఖం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలీ సంఘం, చేనేత సంఘ ప్రతినిధులు జగ్గారపు.శ్రీనివాసరావు, వెంకట సాంబశివరావు, కొల్లి బాబూరావు, గౌరీ శంకర్రావు, తుమ్మలచర్ల గణపతి ఉన్నారు.

# గుంటూరును చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలి

## -రోడ్లపై చెత్త కుప్పలు కనబడితే కఠిన చర్యలు ..
## -ట్రేడ్ లైసెన్స్ ఫీజులు నూరు శాతం వసూలు చేయాలి..
## నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4,(ప్రభాతవార్త) :** గుంటూరు నగరాన్ని చెత్త రహిత సమాజంగా తీర్చిదిద్దే బాధ్యత కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం అధికారులపై ఉందని నగర కమిషనర్ కే మయుర్ అశోక్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం ప్రజారోగ్య విభాగం అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గుంటూరు





నగరంలో గార్బేజి వర్నల్ బుల్ పాయింట్స్ (జివివి) ఫ్రీ నగరంగా అంటే రోడ్లపై చెత్త కుప్పలు లేకుండా శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని, చెత్త కుప్పలు కనిపిస్తే, కార్పొరేషన్ శానిటేషన్ విభాగాల అధికారులు విధులలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులకు సంబంధించి నూరు శాతం వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శానిటేషన్ డివిజన్లో వారీగా కార్మికుల హాజరు, సేకరిస్తున్న చెత్త, డంపింగ్ యార్డుకు తరలిస్తున్న విధివిధానాలను సానిటరీ ఇన్స్పెక్టర్లను అడిగి అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు వారాల్లో జీవీపీలు లేని నగరంగా తీర్చిదిద్దే బాధ్యత సానిటరీ సూపర్వైజర్ల లపై ఉందని, ఆ విధానంగా శానిటరీ సూపర్వైజర్ల పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. నిరక్ష్యంగా చెత్తను రోడ్లపై వేసేవారు, మురుగు కాలువల్లో వేసే వారిని గుర్తించి అపరాధ రుసుము వసూలు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శాల మేరకు గుంటూరు నగరంలో అవసరమైన వారి కంటే మించి కార్మికులు విధులలో ఉంటున్నారని, ఆధారంగా కార్మికులను రోజువారి వేతనంపై తీసుకుంటున్న కూడా ప్రణాళిక బద్ధమైన కృషి లేకపోవడం వల్ల పారిశుద్ధం ఇంత అధ్వానంగా ఉంటుందని ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తం అవుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం,సాయంత్రం కార్మికుల హాజరు గూగుల్ స్ప్రెడ్ సీటు లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ విభాగం అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఎం ఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఎం హెచ్ ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, వి ఏ ఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, డీఎస్ఓ ప్రసాద్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి : మంత్రులు నాదెండ్ల,సత్యకుమార్ యాదవ్

**తెనాలి, ఫిబ్రవరి4(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు" బీసీ బందు" కేసన శంకరరావు స్వగృహానికి, వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లు విచ్చేసి, రాష్ట్ర రాజకీయాలపై చర్చించి, తేనీటి విందు స్వీకరించడం సంతోషదాయకమని, ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. తెనాలిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రులు ఈ సందర్భంగా బీసీల పలు సమస్యలపై కేసన తో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్డీఏ కూటమి ఎన్నికల వాగ్దానాలైన బీసీల రక్షణ చట్టం,50 ఏళ్లు నిండిన బీసీలకు సామాజిక వృద్ధాప్య పెన్షన్లు, స్థానిక సంస్థలలో 34 శాతం, చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ల అమలు, డెడికేటెడ్ కమిషన్ ను వేసి జనగణనలో సమగ్ర కుల గణనను నిర్వహించుట వంటి కీలక అంశాలుపై చర్చలు జరిపినట్లు తెలియజేశారు. ముఖ్యంగా తెనాలి" ట్యాంక్ బండ్"పై సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని మనోహర్ ను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు అనేక దశాబ్దాలుగా వెనుకబడిన తరగతుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న బీసీ బందు కేసన శంకరరావు ను అభినందిస్తూ, తమ దృష్టికి తీసుకొచ్చిన బీసీల సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు పలువురు బీసీ నాయకులు, మంత్రులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



# జాతీయ చిత్రకళా శిబిరంలో ఏఎన్‌యు ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** బెంగుళూరులోని చాణక్య యూనివర్సిటీ కేంద్ర విద్యామంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి చిత్రకళా శిభిరంలో ఏఎన్‌యు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌కు చెందిన 4వ సంవత్సరం విద్యార్థిని సాగరిక, మూడో ఏడాది విద్యార్థులు కె.సంజయ్, డి.నరేష్, యు.శ్రావణి,, రెండో సంవత్సరం విద్యార్థులు బి.రేణుక, కె.సంతోష్‌లు అర్హత సాధించారని విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి.దేవకాంత్ తెలిపారు. ఈ శిభిరంలో 10 బారతీయ దృశ్య కళారూపాలపై 40మంది నిపుణులైన కళాకారుల శిక్షణలో 84పంచతంత్ర కథలను ఆధారంగా చేసుకుని 240మంది కళాకారులు 800కు పైగా ఆర్ట్ వర్క్‌ను రూపొందించనున్నారని ఈ శిభిరం వివరాలను అధ్యాపకులు బి.జాన్‌రత్నబాబు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, అధ్యాపకులు శేఖర్‌బాబు, వి.వీరయ్యలు అభినందించారు.



# బాపట్ల జిల్లా వార్త



## వైకాపా కుటిల రాజకీయాలను మానుకోవాలి

**చెరుకుపల్లి ,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసిన జగన్ పరామర్శలు చేయడం సమంజసం కాదని కనగాల క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు వెంకట శివ అన్నారు. బుధవారం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే బూతులు మాట్లాడిన అంబటి పై ఆ పార్టీ వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం టిడిపి నాయకులపై ప్రజలపై ఎన్నో సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిందని నాడు ఖండించని వైఎస్ జగన్ నేడు ఖండించడం హాస్యాస్పదం అన్నారు. బుధవారం అంబటి కుటుంబ సభ్యులు పరామర్శ పేరుతో కార్యకర్తలను రెచ్చగొట్టటమేనని వెయ్యూరు వెంకట శివ పేర్కొన్నారు. ఇకనైనా ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను మాను కొనకపోతే ప్రజలే రానున్న కాలంలో మరింతగా బుద్ధి చెబుతారని ఆయన శతక పలికారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ పీర్ అహమ్మద్, ఆరాధ్య చిన్న ప్రసాద్ ,కర్రీ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ బాటలో రేపల్లె టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు

**రేపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** టిడ్కో గృహాలను సాధించు కునేందుకు సంఘటితంగా ఉద్యమించేందుకు లబ్ధిదారులు సమాయత్తం కావాలని టిడ్కో ఇళ్ళ సాధన సమితి లీగల్ అడ్వైజర్ పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు.జనవరి 12వ తేదీ 'వార్త' తెలుగు జాతీయ దినపత్రికలో "రేపల్లె పురపాలక సంఘంలో దారుణంగా మోసపోయిన టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు" శీర్షికన ప్రచురితమైన ప్రత్యేక కథనానికి స్పందనగా బుధవారం రేపల్లె





పురపాలక సంఘం కార్యాలయం ఎదుట లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ రేపల్లె పురపాలక సంఘంలోని 28 వార్డులలోని అర్హులైన పేదలకు గృహాలను సమకూర్చేందుకు 9 సంవత్సరాల నాటి తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు.టిడ్కో ఇళ్ళ నిబంధనల ప్రకారం వాటా ధనం కింద వేలాది రూపాయలను లబ్ధిదారులు చెల్లించారని ఆయన చెప్పారు.సొంతింటి కల నెరవేరుతుందని ఆశపడ్డ లబ్ధిదారులకు గృహాల పంపిణీ జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.టిడ్కో గృహాలను సాధించుకునేందుకు దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామని నాగాంజనేయులు స్పష్టం చేశారు.టిడ్కో ఇళ్ళ సాధన సమితి గౌరవాధ్యక్షుడు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ 13 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన టిడ్కో గృహ నిర్మాణ పనులు నిలిచిపోయినందున గత 8 సంవత్సరాలుగా లబ్ధిదారులు అద్దె ఇళ్ళల్లో నివసిస్తూ వ్యయప్రయాసలకు గురవుతున్నారని ఆందోళన వెలుబుచ్చారు.గృహాలు పొందలేక అప్పు చేసి వాటాధనం చెల్లించిన కారణంగా వడ్డీలు చెల్లించలేని స్థితిలో లబ్ధిదారులు ఉంటే గోరుచుట్టుపై రోకలిపోటు చందాన గత వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట పొందిన బ్యాంకుల అప్పు ఏను లబ్ధిదారులే చెల్లించాలంటూ బ్యాంకుల అధికారులు నోటీసులు జారీచేయడం బాధాకరమన్నారు.లబ్ధిదారులకు తెలియకుండా అప్పులు చేసిన వారిపై దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి బ్యాంకుల అప్పుల వ్యవహారంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే టిడ్కో ఇళ్ళ నిర్మాణాన్ని సాంకేతిక నిబంధనల ప్రకారం పూర్తిచేసి గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్ళారు.సమస్యల వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రేపల్లె టిడ్కో ఇళ్ళ సాధనా సమితి కార్యదర్శి జానం మురళీకృష్ణ,కళ్యాణి,దుర్గ, పద్మావతి,సుమతి,రాజ్యలక్ష్మి,మధుసూదన శర్మ,కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంలోని ఎస్సి గురుకుల పాఠశాల, కళాశాలల్లో 5వ తరగతి, ఇంటర్‌లలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పి పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లు భర్తీ చేయటానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 5వ తరగతిలో చేరేందుకు 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఇంటర్‌లో చేరేందుకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 5వ తరగతిలో ప్రవేశం కొరకు మార్చి 1వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. జూనియర్ ఇంటర్‌లో ప్రవేశం కొరకు మద్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల వరకు, 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 6,7వ తరగతులలో చేరేందుకు మార్చి 2వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 8,9,10 తరగతులలో చేరేందుకు మద్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయ పనివేళలో 9490450044ను సంప్రదించాలన్నారు.

## క్యాన్సర్ నిర్మూలనకు కృషి చేయాలి

**నగరం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** క్యాన్సర్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికృష్ణ అన్నారు.బుధవారం శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ప్రపంచ కాన్సర్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాన్సర్ పై అవగాహన పెంచి దానిని నివారణకు కృషి చేయాలన్నారు.




ప్రపంచ మహమ్మారి పరిష్కరించడానికి కారకాలు,లక్షణాలు, తెలుసుకోవాలన్నారు.మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం ,ఆరోగ్యకరమైన జీవనశైలి,ప్రాస్టిక్ వాడకం తగ్గిచటం వంటి అలవాట్లు నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జువాలజి హెచ్ఓడి డాక్టర్ సురేష్‌బాబు,పొలిటికల్ హెచ్ఓడి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.శివయ్య, సిహెచ్.సుదీర్,రాజ్యలక్ష్మి ,ఉపాధ్యయులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పంటలలో తెగుళ్ళకు సరైన సమయంలో మందులు పిచికారి చేయాలి

**నగరం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** పంటలలో తెగుళ్ళను నివారించి అధికదిగుబడి సాధించాలని బాపట్ల ఏరువాక సాస్తవేత్తలు



కె.అచ్యుతరాజు,ఎన్.కామాక్షి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలో బోరుమాదిగపల్లి రైతుసేవా కేంద్రంలో సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంలో రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినుము, పెసరపంట రకాలు విత్తనశుద్ధి గురించి రైతులకు వివరించారు. మినుములో ఆకుతొలిచేపురుగు, తెల్లదోమ, పెనుబంక, మరూక మచ్చలపురుగు,పొగాకు లద్దెపురుగు పంటని ఆశిస్తాయని రైతులు గమనించి పురుగుమందులు పిచికారి చేయాలని సూచించారు.పంట అన్నిదశలలో ఆకు,కొమ్మ, కాండము,పూతపైపొరలాగా ఏర్పడి రసం పీలుస్తుంటాయని నివారణకు డైమిథోయేట్ 2మి.లీ లేదా ఎసిపేట్ 1గాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.రేపల్లే ఏడివో లక్ష్మీ మాట్లాడుతూ పురుగుమందులు సకాలంలో పిచికారి చేసి అధిక దిగుబడి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవకసాయ అధికారి వి.రమేష్, కె.నాగ శ్రీనివాసరావు,కె.వంశీకృష్ణ, పి.చైతన్య, బెల్లంవారిపాలెం సర్పంచ్ పి.శివ, నాయకులు,రైతులు పాల్గోన్నారు.

## కాటూరి ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీహర్షకు సత్కారం

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 4 , (ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన ప్రసిద్ధ శిల్పశాల "కాటూరి ఆర్ట్ గ్యాలరీ"నిర్వాహకుల్లో ఒకరైన కాటూరి శ్రీహర్ష ను రాజ మహేంద్రవరం,ఆదిత్య విశ్వవిద్యాలయంలో సెమినార్‌లో సత్కరించారు.ఆదిత్య విశ్వ విద్యాలయం ఆహ్వానం మేరకు రాజ మహేంద్రవరం రతన్ టాటా భవన్‌లో జరిగిన ఆరు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమంలో 3వతేదీ మంగళవారం జరిగిన త్రీడీ టెక్నాలజీ,3డ ప్రింటింగ్ మీద జరిగిన సెమినార్‌లో శ్రీహర్ష ప్రసంగించారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా.ఎం.బి. శ్రీనివాస్,ప్రో వైస్ చాన్సలర్ డా.ఆది రెడ్డి రమేష్,ప్రో వైస్ చాన్సలర్ డా.రమాశ్రీ, రిజిస్ట్రార్ డా. డి. సురేష్,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డీన్ డా.ఎస్.డి.వి.వి.ఎస్. భీమేశ్వర రెడ్డి,మరియు కోఆర్డినేటర్ డా.ఉజ్వల్ కిరణ్ డోక్కాల,అలాగే ఆదిత్య విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు సిబ్బంది హాజరయ్యారు.శ్రీ హర్ష ఇటీవలే జీ.నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,హైదరాబాద్ లో 3దీ టెక్నాలజీ మీద ఉపన్యాసించారు. ఓయజ్ ఎస్టీఎల్ ఇంటర్నేషనల్ మ్యాగజైన్స్ లో 3దీ టెక్నాలజీ మీద శ్రీహర్ష రాసిన వ్యాసాన్ని ప్రచురించింది.



## క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**నగరం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహనకలిగివుండాలని నగరం ప్రాథమిక వైద్యశాల సూపరిండెంట్ గైనకాలజిస్టు డాక్టర్ రత్నకుమారి అన్నారు.బుధవారం ప్రపంచ కాన్సర్ దినోత్సవ వేడుకలను నగరం సామాజిక ఆరోగ్యకేంద్రం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తారీకు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం జరుపుకుంటారని ,క్యాన్సర్ పై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఇది ముఖ్యంగా ఆడవారిలో రోమ్ము క్యాన్సర్,గర్భకోశ క్యాన్సర్ లు ఎక్కువుగా వస్తున్నాయని తెలిపారు. ఎవరైన రోమ్ములో గడ్డలుగా వచ్చినప్పుడు వెంటనే డాక్టరును సంప్రదించాలి, గర్భకోశ క్యాన్సర్ వచ్చినప్పుడు రుతుచక్రంలో మార్పలు సంభవిస్తాయని తెలిపారు.మగవారిలో పోగాకు ,పాన్‌పరాకు నమిలే వాళ్ళకు ,నోటిలో పుండ్లు ఎక్కువ కాలం ఉన్న వెంటనే మీ దగ్గరలో ఉన్న డాక్టరును సంప్రదించి పరిక్షలు



చేయించుకోవాలని తెలిపారు. కాన్సర్‌ను మొదటి స్టేజిలో కనిపెడితే నయం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ఆహారం,వ్యాయామం ,ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్యాముల్ ప్రదీప్,కిరణ్ ,గణచైతన్య, శాంతకుమారి, యామిని ప్రియా,ఎంఎల్‌హెచ్‌పి రాజేశ్వరి తదితరులు పాల్గోన్నారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్యకు ఘన సన్మానం

**కొల్లూరు, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని జిల్లా పరిషత్ బాలురు విభాగ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సోమయ్య మిత్ర బృందం, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆ





పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్ అధ్యక్షత వహించారు. తొలుత కుర్రా సత్యనారాయణ స్వాగత ఉపన్యాసం చేశారు. కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారిని పలు రంగ ఉద్యోగాలలో లభించడం అభినందనీయమని ఆయన అన్నారు. 2000 సంవత్సరంలో విద్యా సంస్థను స్థాపించి తొలుత ఎన్టీఆర్ ఫస్ట్ ద్వారా మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా షుమారు ఎనిమిది వేల మంది విద్యార్థులకు తమ సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వడం తద్వా ఈ డాక్టరేట్ అవార్డు అందుకోవటం ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తున్నారు. కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పట్టుదలతో కొల్లూరులో కంప్యూటర్ విద్యను స్థాపించి ఉచిత శిక్షణ ఇవ్వటం ఆ విద్యార్థులను ఉద్యోగ బాటలో నడిపించడం ఆయన కృషికి ఫలితంగానే ఈ డాక్టరేట్ అవార్డు వచ్చిందని ఆయన అభినందించారు. ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ దాతలు పట్టుకొని వాళ్ళ సహకారంతో ఈ ప్రాంత పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థాయికి అవకాశం కల్పించిన పులివర్తి సోమయ్యను అభినందనీయమన్నారు. కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహారావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రజనీకాంత్, బాలికల విభాగ ప్రధానోపాధ్యారాలు ధనలక్ష్మి, ఫోర్ ఫ్రెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనితకుమారి రాజన్, సాయి వాసవి విద్యా సంస్థల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, కుర్ర సత్యనారాయణ, గొరికపూడి ప్రసాద్, గోగినేని చంద్రశేఖర్, పెదపూడి నాగరాజు, గృహలక్ష్మి అధినేత తుమాటి శ్యాంబాబు, అంబటి కిరణ్‌బాబు, మేడికొండ అనిల్‌కుమార్, దావులూరి ఏడుకొండలు, ఆర్ఎంపి ఏటుకూరి వరప్రసాద్, కొల్లూరు ఏఎస్ఐ అర్జున్‌రావు, పిఈటి పెదపూడి నాగేశ్వరరావు, తదితరులు డాక్టరేట్ అందుకున్న పులివర్తి సోమయ్య దృశా ్యలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి,సంగమేశ్వర స్వామి సిమ్మర్స్ అసోసియేషన్ అన్నప్రసాద వితరణ

**తెనాలి టౌన్ ఫిబ్రవరి4(ప్రభాతవార్త):** రూరల్ మండల పరిధిలోని సంగంజార్లమూడి గ్రామంలో వేంచేసిన,శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు ఫిబ్రవరి 15, 16 తేదీల్లో శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానంలో జరగబోవు మహాశివరాత్రి మరియు రథోత్సవం సందర్భంగా, విచ్చేసే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని, సంగమేశ్వర స్వామి స్విమర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించ నున్నారు .అందులో



భాగంగా వరుసగా మూడో సంవత్సరం12,016/ రూపాయలు,నాగరాజు దీప్తి ఐశ్వర్య,సంగమేశ్వర స్వామి సిమ్మర్స్ అసోసియేషన్ వారి ఆళ్ళ మురళీధర్ కి సభ్యులు రావి రాంబాబు చేతుల మీదగా ఆలయప్రాంగణంలో బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో అలెగ్జాండర్, రావి మణి, ఆలయ పూజారి, రవి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సర్వేలో ప్రజలు సహకరించాలి

**కొల్లిపర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ప్రజల సహకారం అవసరమని కొల్లిపర మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండలంలోని తూములూరు,కొల్లిపర గ్రామాలలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల నుంచి సమగ్ర సమాచారాన్ని సచివాలయ సిబ్బంది ప్రత్యేక మొబైల్ యాప్‌లో



నమోదు చేయాలని చెప్పారు.సర్వే ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు పొందే అవకాశం ఉంటుందన్నారు.ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు పంపిణీ చేయడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.సచివాలయ సిబ్బంది సర్వే చేసేటప్పుడు ఆధార్‌కార్డు, మొబైల్ ఫోన్ సిద్ధంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆమె సూచించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి రూ.13 లక్షలు మంజూరు

**భట్టి ప్రోలు(రేపల్లె),ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** భట్టిప్రోలు ప్రధాన రహదారి ఆధునీకరణకు రూ.13 లక్షలు మంజూరైనట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా బుధవారం తెలిపారు.బాపట్ల–వెల్లటూరు రహదారి దగ్గర నుంచి వెల్లటూరు ఛానల్ వంతెన వరకు 140 మీటర్ల పొడవు కలిగిన సిసి రహదారి అభివృద్ధికి అవసరమైన నిధులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మంజూరు చేయించారని ఆయన చెప్పారు.రహదారిని పరిశీలించిన అధికారులు కొలతలు తీసుకున్నారని తెలిపారు.అదే విధంగా భట్టి ప్రోలులో రూ.75 లక్షల జలజీవన్ నిధులతో వాటర్ పైప్



లైన్ వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాదావత్ మాంజీ నాయక్,ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఎన్.శివకృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు శ్రీనివాసరావు,పప్పల కిరణ్,కుంచె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రేపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మండలంలోని గంగడిపాలెంలో గురువారం 33 కెవి ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ డిప్యూటీ ఇఇ డి.శ్యామ్ సుధాకరబాబు బుధవారం తెలిపారు. లంకెవానిదిబ్బ, రాజుకాల్వ,శాంతినగర్,రాజులచెరువు గ్రామాలలో నివాసాలకు,రొయ్యల చెరువులకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## వైభవంగా శివరాత్రి తిరునాళ్ళను నిర్వహించాలి

**రేపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని అరవపల్లి శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా నిర్వహించనున్నట్లు రేపల్లె మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమావేశంలో దేవాలయం కార్యనిర్వహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు,ఆలయ ధర్మకర్త కొమ్మూరు



చెప్పారు.బుధవారం దేవాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో తిరునాళ్ళ ఏర్పాట్ల గురించి సమీక్షించారు.ఈ నెల 15వ తేదీ జరిగే తిరునాళ్ళకు వచ్చే భక్తులకు ఎటువంటి సత్యనారాయణ,రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్,పోలీస్,అగ్నిమాపక,ఆర్అండ్‌బి,ఇరిగేషన్,వైద్య,వెటర్నరీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పందుల సంచారంపై చర్యలు

**రేపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పట్టణంలోని రహదారులపై శనివారం నుంచి పందులు సంచరిస్తే అటవీ ప్రాంతానికి తరలిస్తామని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు తెలిపారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పందుల పెంపకం దారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందుల వలన కలిగే ఇబ్బందులపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయని చెప్పారు.ఇప్పటికైనా పందులను కట్టడి చేయకుంటే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో పందుల పెంపకందారులు,పోలీస్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గౌరీశంకర్ సేవలు ప్రశంసనీయం

**రేపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** సమాజ సేవలో పురస్కారం పొందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు,రేపల్లె రసాలయ సంస్థ కార్యదర్శి కోడె గౌరీశంకర్ అభినందనీయుడని



మండల విద్యాశాఖ అధికారి కె.సురేష్ అన్నారు.బుధవారం పట్టణంలోని శ్రీ శారద ఐటిఐ కళాశాలలో జరిగిన అభినందన సభకు కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కోడె గౌరీశంకర్‌ను సత్కరించారు.రిపబ్లిక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా బాపట్ల పురస్కారం పేరిటి గౌరీశంకర్‌కు అవార్డును అందజేయడం ప్రశంసనీయమని పలువురు వక్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మల్లెల రామచంద్ర రావు,మేకా రామకృష్ణ,తాడిపర్తి మల్లి కార్జునరావు, వి.మస్తాన్‌రావు,పివికె సాంబశివరావు,ె ఽ.రాజు,వై.రామాంజనేయులు,కె.నటరాజ్,అధ్యాపక ుులు,విద్యార్థులు పాల్గొన్నారు.07

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):** పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల్లో,మురుగు కాలువల్లో వ్యర్థాలతొలగింపు లాంటి పారిశుద్ధ్య పనుల్ని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు స్వయంగా పర్యవేక్షించారు.బుధవారం ఉదయం పట్టణ పరిధిలోని 14వ వార్డు పోతురాజు కాలనీలో పర్యటించిన కమిషనర్,పారిశుద్ధ్య పనుల్ని స్వయంగా పరిశీలించి, సిబ్బందితో కలిసి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పట్టణ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ, పట్టణంలో పారిశుద్ధ్యవ్యవస్థను మరింత మెరుగు పరుస్తామని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా తమవంతుగా బాధ్యతగా వ్యవహరించి ఇంటింటికి వచ్చే సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించాలని పట్టణ అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాముల అవ్వాలని సూచించారు.



## కార్మికసమ్మె కరపత్రం ఆవిష్కరించిన సిఐటీయు నాయకులు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి4(ప్రభాతవార్త):** ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త కార్మికసమ్మె ను విజయవంతం చేయాలని, కోరుతూ,సిఐటీయు ప్రజాసంఘాల నాయకులు"కార్మికసమ్మెను విజయవంతం చేద్దాం"అనే నినాదంతో,కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. బుధవారం,సుల్తానాబాద్ లోని ఇండస్ట్రియల్ పార్క్ లోని పారిశ్రామికవాడ లో సీఐటీయూ తెనాలి కమిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.బాబూప్రసాద్,డాలు మిల్లు ముఠా కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిబ్రవరి 12చారిత్రాత్మక సమ్మె అని,జీవన మరణ సమస్య మన ముందుకు వచ్చి పడిందని తెలిపారు. లేబర్ కోడ్స్ ప్రభావం ఇప్పటికిప్పుడు



తెలిసిరాదని,అమలు ప్రారంభం అయిన కొన్ని సంవత్సరాలకు అర్ధం అవుతుందని,అన్ని హక్కులు హరించుకు పోతాయని తెలిపారు.అప్పుడు చేయ కలిగింది యేమీ వుండదన్నారు.నేటిపాలకులు కార్మికుల పక్షాన కాకుండా పెట్టుబడిదారుల పక్షాన నిలబడి వారికి అనుగుణంగా పాలన చేస్తున్నారని తెలిపారు.ఈవిషయం కార్మికులు స్వంత అనుభవం తో అర్ధం చేసుకోవాలని సూచించారు.తాము పనిచేస్తున్న ఫ్యాక్టరీ లోనే కాకుండా అన్ని ఫ్యాక్టరీ లలో సమ్మె విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా నాయకులు షేక్. హుస్సేన్ వలి,జీ.వెంకట సుబ్బయ్య,కె.శ్రీనివాసరావు,పవన్ తేజ, మురళీ కృష్ణారెడ్డి,చంద్రశేఖర్ రావు,వాసు,నాగరాజు,గంటా శ్రీనివాసరావు,ఎం.వెంకటేశ్వరరావు, బి.మాధవరావు,కాశీ విశ్వనాద్,శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎంపీహెచ్ఈఓ,సిహెచ్ఓ డైరీను ఆవిష్కరించిన మంత్రి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎంపిహెచ్ఈవో మరియు సిహెచ్ఓ అసోసియేషన్ డైరీ 2026ను బుధవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గుంటూరు తూర్పు



నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నజీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె. విజయలక్ష్మి చేతుల మీదుగా గుంటూరు మెడికల్ కళాశాల నందు ఆవిష్కరించినట్లు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శేషగిరిరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యఆరోగ్య శాఖ యొక్క పూర్తి సమాచారాన్ని ఈ డైరీ నందు పొందు పరచినందులకు సంఘ సభ్యులను అభినందించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. సంక్రాంతి పర్వదినం ముందు రోజు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు కరువు బత్యం బకాయిలు రూ.1100 కోట్లు విడుదల చేయటం జరిగిందన్నారు. పిఆర్సి కమిషన్ను నియమించి 30శాతం కరువు భత్యం కూడా ఇవ్వాలనే దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఉందని వివరించారు. గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.25 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులకు, 2.70 లక్షల మంది పెన్షనర్లకు మరియు మున్సిపల్ ఉద్యోగులకు ఆర్థిక లబ్ధి చేకూరిందని వివరించారు. దీనివల్ల ఉద్యోగులకు పెన్షనర్లలో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగిందని తెలియజేశారు. 2029 లో జరుగునున్న శాసనసభ ఎన్నికల్లో కూడా ఉద్యోగులు, పెన్షనర్లు ఇదే హవా కొనసాగించి టిడిపి కి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డైరీ కమిటీ అధ్యక్షుడు బి. ఆనందరావు, కార్యవర్గ సభ్యులు శేషగిరిరావు, నరేంద్ర, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం

## డైటీషియన్ డాక్టర్ రాజవరపు బిక్షపతి

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త) :** క్యాన్సర్ వ్యాధి ఎంత ప్రమాదకరమో విద్యార్థి దశ నుంచే ఆ వ్యాధి పట్ల అవగాహన కలిగి



ఉండటం ఎంతో అవసరమని డైటీషియన్, డాక్టర్ రాజవరపు బిక్షపతి అన్నారు. ఒక వ్యక్తికి క్యాన్సర్ సోకితే ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరికి సోకే ప్రమాదం ఉందని, ప్రాథమిక దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తించి మందుల వాడటం వల్ల ఆ వ్యక్తి తో పాటు కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పై గుంటూరు నగరపాలక సంస్థ వెంగళరావు నగర్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెరికలపూడి రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ బిక్షపతి ప్రైమరీ స్కూల్ పిల్లలకు, ఆరో తరగతి నుంచి పదో తరగతికి చెందిన బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు క్యాన్సర్ అంటే ఏమిటి, క్యాన్సర్ లక్షణాలు ఎలా ఉంటాయి, ముఖ్యంగా క్యాన్సర్ ని తగ్గించుకునే విధానం తదితర అంశాలపై, మహిళల లో క్యాన్సర్ రాకుండా, క్యాన్సర్ సోప్యాక తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. క్యాన్సర్ లక్షలాలను తొలి దశలోనే గుర్తించడం వల్ల వైద్యులను సంప్రదించి మందులు వాడితే ప్రమాదం నుంచి బయటపడే అవకాశాలు నూరు శాతం ఉంటాయని ఆయన వెల్లడించారు. సహృదయ సేవా సమితి అధ్యక్షులు సుద్ధపల్లి రవీంద్ర, సభ్యులు డేవిడ్ లు పాల్గొని సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగించేలా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె ప్రమీల చేతుల మీదుగా సహృదయ సేవా సమితి ద్వారా సుమారు రూ. 2వేల విలువైన బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, పి సుష్మా రెడ్డి, హరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 6 నుండి భారత్ రంగ మహోత్సవ్

**గుంటూరు విద్య ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలుగు నాటక రంగ గౌరవాన్ని, భారతీయ నాటక సంప్రదాయాల గొప్పతనాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పే లక్ష్యంతో తెలుగు నాటక కళా పరిషత్‌ల సమ్మేళనం –"వేదిక" ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ( ఎన్ ఎస్ డి), న్యూఢిల్లీ సహకారంతో "భారత్ రంగ మహోత్సవ్ – అంతర్జాతీయ నాటక ఉత్సవం"....ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు "వేదిక" అధ్యక్షులు శ్రీ ముత్తవరపు సురేష్ బాబు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ మహోత్సవం 2026 ఫిబ్రవరి 6, 7, 8, 9, 10 తేదీల్లో గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరగనున్నట్లు ఆయన వివరించారు. ఆయా తేదీల్లో మధ్యాహ్నం 3:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు



కొనసాగుతాయని తెలిపారు తెలుగు నాటక రంగం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో మరింత విస్తరించాలి అనే సంకల్పంతో "వేదిక" ఈ అంతర్జాతీయ నాటక ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. నాటకం అనేది కేవలం వినోద సాధనం మాత్రమే కాకుండా, సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తివంతమైన మాధ్యమం. ఆ విలువలను నేటి తరం ముందుకు తీసుకెళ్లడమే ఈ ఉత్సవ లక్ష్యం" అని అన్నారు. ఈ ఐదు రోజుల నాటక మహోత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు, భిన్న భాషల నుంచి వచ్చిన ప్రతిభావంతమైన నాటక బృందాలు పాల్గొంటున్నాయని, ప్రతి రోజు సాయంత్రం 7:00 గంటలకు ప్రత్యేక నాటక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సమాజాన్ని ఆలోచింపజేసే, వినోదంతో పాటు సందేశాన్ని అందించే కథాంశాలతో కూడిన నాటకాలను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నామని చెప్పారు. అదేవిధంగా, నాటక కళాకారులకు ఇది ఒక గొప్ప వేదికగా నిలవడమే కాకుండా, యువతలో నాటక కళపై ఆసక్తి పెంచేందుకు ఈ మహోత్సవం దోహదపడుతుందని ముత్తవరపు సురేష్ బాబు తెలిపారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ బార్ కౌన్సిల్ కు పోటీల్లో ఉన్న డాక్టర్ ఎం వి రాజార్నా పేర్కొన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ అభ్యర్థిగా ఆంధ్ర లాయర్ అసోసియేషన్ అధ్యక్షులైన డాక్టర్ ఎం వి రాజార్నా బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో 11 అంశాలతో కూడిన తన మేనిఫెస్టో ను తన మద్దతు దారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం న్యాయ వాదులను వివిధ న్యాయవాద సంఘాల నాయకులను కలిసి మద్దతును కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.వి రాజార్నా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా లభించిన పౌర



హక్కులలో న్యాయవాదుల భద్రత నానాటికి రక్షణ లేకుండా పోతున్నదని న్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు సంక్షేమం, భద్రత కరువు అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా తనను గెలిపించినట్లయితే న్యాయవాదులకు ప్రత్యేక భద్రత చట్టం యుద్ధ ప్రాతిపదికన సాధించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు కేటాయించిన బ్యాలెట్ వరుస సంఖ్య 73 కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, కార్యదర్శి అవధానుల హరి, ఉపాధ్యక్షులు నాగరాజు, న్యాయవాదులు నడింపల్లి గురు దత్, సాయి, పెద్ద ఎత్తున రాజారామ్ మద్దతుదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పి-4తో ఏపి టాక్స్ బార్ అసోసియేషన్ కీలక ఒప్పందం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పబ్లిక్,ప్రైవేట్,పీపుల్స్ పార్టనర్‌షిప్ (పి--4)తో ఏపి టాక్స్ బార్ అసోసియేషన్ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా ప్రతి ఏటా కనీసం లక్షమంది నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి పొందేలా ఉచిత శిక్షణ ఇవ్వాలనేది టాక్స్ బార్ అసోసియేషన్ లక్ష్యంగా నిర్ణయించుకుంది. స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ చెరుకూరి కుటుంబరావు సమక్షంలో ఫౌండేషన్ సీఈఓ విజయలక్ష్మి,ఏపి టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం జీఎస్టీ ఫైలింగ్‌లో నెలరోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తారు. డిగ్రీ చదువుతున్న,పూర్తిచేసుకున్న వారెవరైనా ఈ శిక్షణకు అర్హులే,రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు రంగంలో ఉన్న కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న వారికి తొలివిడతలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కొక్క బ్యాచ్‌కి నెలరోజుల పాటు శిక్షణిస్తారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పి-4ఫౌండేషన్ సర్టిఫికేట్లు అందజేస్తుంది. శిక్షణ పూర్తిచేసుకున్న వారు జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలిగిన వ్యాపార సంస్థలకు ప్రతినెలా రిటర్న్‌లు ఫైల్ చేయడం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు. కార్యక్రమలో ఏపి ట్యాక్స్ బార్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్‌కుమార్,ట్రెజరర్ ఫణి కుమార్,జీఎస్టీ ట్రైనర్ చక్ర రమణ తదితరులతోపాటు పి-4ఫౌండేషన్ అధికారులు పాల్గొన్నారు.

# సిప్లా నుండి 'ఇన్ హాలే' ది చేంజ్ లాంచ్

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** సిప్లా 'ఇన్ హాలే' పేరుతో ఒక ఇనీషియేటివ్‌ని లాంచ్ చేసింది, ఇది ఒక జాతీయ స్థాయి అవగాహన ఇనీషియేటివ్, ఇందులో బాలీవుడ్ యాక్ట్రెస్ రవీనా టండన్ పాల్గొన్నారు, ఇన్సులిన్ థెరపీతో పాటు అసోసియేట్ అయ్యే ఎమోషనల్ ప్రవర్తనా అడ్డంకులను పరిష్కరించడము దీని ఉద్దేశ్యము. 10 కోట్ల మంది భారతీయులు ఈ రోగముతో బాధపడుతున్నారు. మన దేశాన్ని ప్రపంచపు మధుమేహపు రాజధాని అని పిలుస్తున్నారు, ఆందోళనకరమైన విషయము ఏమిటంటే, కేవలము 27.5 శాతం మంది ప్రజలకు మాత్రమే వారి పరిస్థితి పట్ల అవగాహన వుంది 7 మంది ప్రజల రక్తపు చక్కెర స్థాయిలు కంట్రోలులో వున్నాయి.

# క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : వైద్యాధికారి సమద్

**చెరుకుపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** క్యాన్సర్ కారకాలపై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమద్ అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మండలంలోని గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి



పాఠశాల హెచ్ఎం కవిత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైద్య అధికారి మాట్లాడుతూ ముఖ్యంగా ధూమపానం, మత్తు పదార్థాలు, మద్యాన్ని సేవించడం ద్వారా క్యాన్సర్ కి ప్రధాన కారణమని విద్యార్థి,ని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా వంశ పారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు తప్పనిసరిగా రక్త ,సంబంధిత క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం అవసరమన్నారు. తద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించి తీసుకోవడం ద్వారా నివారించడం సులభతరం అవుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు చిన్నప్పటినుండి ఎటువంటి తరాలవాటులకు ప్రభావితం కాకుండా ఆరోగ్య నియమాలు పాటిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవనాన్ని కొనసాగించాలని హెల్త్ ఎడ్యుకేటర్ అరుణ విద్యార్థికి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సిహెచ్ పి భవాని, ఎంఎల్ హెచ్పి సోహైల్ ,పాఠశాల అధ్యాపక సిబ్బంది, ఆశా వర్కర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం

**చెరుకుపల్లి, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం గత సంవత్సరం కన్నా భారీగా పెరిగిందని ఆలయ ఈవో మంతెన విటల్ శ్రీనివాస వర్మ తెలిపారు. బుధవారం ఆలయంలో అధికారులు, ఆలయ పాలకమండలి సభ్యుల సమక్షంలో



హుండీ లెక్కింపు నిర్వహించారు. 01/3/ 2025 నుండి 03/2/2026 వరకు 11 నెలల కాలానికి భక్తులు సమర్పించిన హుండీ నగదు లెక్కించగా 4,70,918/వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 15వ తేదీన మహాశివరాత్రి పండగ సందర్భంగా తిరునాళ్లకు సంబంధించి ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నట్లు ఈవో వర్మ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గత పది రోజులుగా ఏర్పాట్లు ప్రారంభించినట్లు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురా అన్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ పావులూరి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎం వెంకటేశ్వరావు, ఆలయ అర్చకులు చావలి శ్రీధర్ శర్మ , పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ ఇండియా వారి గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** కంపెనీ మొదటి పెద్ద షాపింగ్ ఈవెంట్ – ద గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026లో కస్టమర్లు పెద్ద ఎత్తున పాల్గొనటం, భారీగా డిమాండ్ కనిపించిందని అమెజాన్ ఇండియా కస్టమర్లు ప్రీమియం ఉత్పత్తులకు అప్‌గ్రేడ్ అయ్యారు. ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించారు, ఆశయాలు మరియు అవసరాలకు కావలసిన సామాగ్రుల కోసం కూడా కస్టమర్లు కొనుగోళ్ళు చేశారు. ఇందుకు విస్తృతశ్రేణి ఉత్పత్తులు, వేగవంతమైన డెలివరీ, నిరాఘాటమైన అనుభవం దోహదం చేశాయి. ప్రైమ్ డే కస్టమర్లు అదేరోజు డెలివరీ కోసం చేసిన ఆర్డర్లు గత ఏడాదితో పోలిస్తే 2.5 రెట్లు పెరిగాయి.

# ఇంజనీరింగ్ విద్యార్థులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త: ఆధునిక ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతుందని అందుకు తగిన విధంగా నైపుణ్యాలు నేర్చుకోవాలని రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల ఆన్‌లైన్ సెంటర్‌లో ఐబిఎం స్కిల్స్ బెల్ట్ 5రోజుల 30 గంటల హ్యాండ్సమ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో సిఎస్సీ, సైబర్ సెక్యూరిటీ 3వ ఏడాది విద్యార్థులకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హాజరైన రెక్టార్ మాట్లాడుతూ మెషీన్‌లెర్నింగ్, ఏఐపై శిక్షణ ఇస్తారన్నారు. ఈ కోర్సులపై పట్టు సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7న క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనుందని తద్వారా మరిన్ని అవకాశాలు



అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్సు సీనియర్ మేనేజర్ డా. చిల్కా మోహన్, ఐబిఎం ట్రైనర్ శివ శేషు, దశరథ్, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డి.చంద్రమౌళి, సిఎస్‌సి కోఆర్డినేటర్ డా. యు.సతీష్, సైబర్ సెక్యూరిటీ సమన్వయకర్త డా. కె.చైతన్య, మెకానికల్ కోఆర్డినేటర్ డాక్టర్ బోయపాటి పూర్ణ చంద్రశేఖర్, ప్రోగ్రామర్స్ శైలజ, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల్లోని ప్రతి విద్యార్థికి ఆధార్ అప్డేట్ చేయించాలి : ఎంఇఓ

**కాకుమాను పిబ్రవరి 4(ప్రభాతవార్త):** మండలంలో ఆధార్ అప్డేట్ క్యాంప్ లు ఈ నెల 2వ తేదీ నుండి 6వ తేది వరకు జరుగుతుంది,



కనుక పాఠశాల్లోని ప్రతి విద్యార్థికి ఆధార్ అప్డేట్ చేయించాలని మండల విద్యాశాఖ అధికారి కె ఎఫ్. కెన్నడీ అన్నారు. మండల కేంద్రం కాకుమాను ఎం పి పి స్కూల్ లో ఆధార్ క్యాంప్ జరుచున్నది కావున, ఈ నెల 6వ తేదీ లోపు ప్రతి విద్యార్థి ఆధార్ అప్డేట్ పూర్తి చేయాలనీ ఉపాధ్యాయులను కెన్నడీ ఆదేసించారు. ఆధార్ అప్డేట్ చేయించుకొనని విద్యార్థులకు తల్లికి వందనం వర్తించదని, వర్తించని యెడల ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలి ని జిల్లా విద్యా శాఖ అధికారి సమావేశంలో తెలియ జేసారని కెన్నడీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** లేబర్ కోడ్ ల రద్దు కొరకు ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. కొండారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు కె సుబ్బరాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన సిఐటియు విస్తృత సమావేశానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. కొండారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 100 సంవత్సరాల క్రిందట ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా కార్మికుల శ్రమను దోచుకోవడానికి వీలుగా నాలుగు లేబర్ కోడ్‌లను నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం స్కీం వర్కర్లను నియమిస్తే రాష్ట్రంలో వారిని అనేక కార్యక్రమాలకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకుంటూ వెట్టి చాకిరీ చేయిస్తుందని ఆరోపించారు. కనీస వేతనాలు అమలు చేయడం లేదని, ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు చెల్లించే విధానానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిలోదకాలు ఇస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తెచ్చిన లేబర్ కోడ్స్ తేది.21-11-2025 నుండి అమలులోకి వచ్చేటట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. దీంతో కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగి పెట్టుబడిదారులకు కాంట్రాక్టర్లకే ప్రయోజనాలు కలుగుతాయి తప్ప కార్మికులు వేతనాలపై కనీసం బేరసారాలు ఆడే హక్కు, యూనియన్లు పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కులను సైతం కోల్పోతారన్నారు. అదీకాక పని గంటల పెంపు మహిళలు రాత్రి షిఫ్టుల నందు పనులు చేయాలన్న విధానాలు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టబద్ధమైన హక్కులను నిరాకరించడమేనని వారు అన్నారు. కోట్లాదిమంది కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను మన రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బలపరచడం కార్మిక వర్గానికి ద్రోహం చేయడమే అన్నారు. ఇప్పటికైనా కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఆశ అంగన్వాడి స్కీమ్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం రూ.26,000లు ఇవ్వాలన్నారు. రిటైర్ అయిన మున్సిపల్ అంగన్వాడి కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించివేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ, ఆశ మిడ్ డే మీల్స్ వివో అయ్యే ఆర్పి స్కీం వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి. సోమయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.కె.ఎం. రఫి, సిఐటియు నాయకులు జె. నాగరాజు, జి. చెన్నకేశవులు, పి. సలాం ఖాన్, కె. రేణుక, రమా, రూబెన్, రామిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వార్షికోత్సవం

**బల్లికురవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బల్లికురవలో వేంచేసి యున్న వరసిద్ధి వినాయక స్వామి ఆలయ రెండవ వార్షిక మహోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా బ్రహ్మ ముహూర్త సమయం నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. స్వామివారి అభిషేకాలు, పూజల అనంతరం, అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సాయంత్రం వేళ కోలాట ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వృద్ధురాలును ఢీకొన్న లారీ

## ఘటనా స్థలంలోనే వృద్ధురాలు మృతి

**కొరిసపాడు , ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** లారీ ఢీ కొనగా రెండు కాళ్లు విరిగి ఘటనా స్థలంలోనే వృద్ధురాలు మరణించిన సంఘటన మండలంలోని మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. వివరాలలోకి వెళితే మేదరమెట్ల పడమటి పాలానికి చెందిన గుండబొమ్మల భాగ్యలక్ష్మి స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ప్రతి బుధవారం జరిగే సంతకు కూరగాయల కొనుగోలుకై వెళ్ళింది. కూరగాయలు కొనుగోలు చేసిన అనంతరం అద్దంకి రోడ్డు నుంచి పాత జాతీయ రహదారి గుంటూరు వైపు తిరిగింది. ఈ క్రమంలో అద్దంకి నుంచి పాత జాతీయ రహదారి వైపునకు మలుపు తిరుగుతున్న లారీ బాడీ మద్యభాగం ఆమెకు తగిలింది. లారీ తగలడంతో భాగ్యలక్ష్మి క్రింద పడిపోయింది. క్రిందపడిన భాగ్యలక్ష్మి రెండు కాళ్లు మీదుగా లారీ వెనుక చక్రాలు పోవడంతో ఆమె రెండు కాళ్లు విరగడంతోపాటు,తీవ్ర గాయాల పాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమై ప్రాణ బాధతో భాగ్యలక్ష్మి (68) సంవత్సరాలు విలవిల లాడుతూ ఘటనా స్థలంలోనే మరణించింది. ప్రమాద వార్తతెలుసుకున్న మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొనిమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విజయవాడలో అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ఘన ప్రారంభం

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు భరోసా, తెలుగు రాష్ట్రాల్లో చిన్నారుల పునరావాస రంగంలో అగ్రగామిగా ఉన్న అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ (అశోక రిహాబ్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రూప్) తన నూతన శాఖను విజయవాడలో ఘనంగా ప్రారంభించింది. అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌ను డాక్టర్ సచిన్ కుమార్ గుల్వే, డాక్టర్ రాహుల్ గుల్వే నవిత రాహుల్ గుల్వే, కిరణ్ కుమార్ గుల్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ నవిత రాహుల్ గుల్వే, రాహుల్ గుల్వే, సచిన్ కుమార్ గుల్వే, విజయవాడ బ్రాంచ్ ఫ్రాంచైజ్ పృద్వి నాయుడు, సురేష్ మాట్లాడుతూ పిల్లలకు అనేక రకాల సమస్యలను నివారించడానికి ఈ సెంటర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని, హైదరాబాద్‌లో సుమారు 15 బ్రాంచ్‌లున్నాయన్నారు. విజయవాడ పరిసర ప్రాంత పిల్లలకు అనేక రకాలుగా సేవలు అందిస్తామన్నారు.

# డిఎస్‌పి మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్స్

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మార్కెట్లను నిరంతరం గమనించడం, అసెట్ అలోకేషన్ నిర్ణయాలను సరైన సమయంలో తీసుకోవడం లేదా వివిధ మార్కెట్ చక్రాల్లో అనేక పెట్టుబడులను నిర్వహించడం కష్టంగా అనిపించే పెట్టుబడిదారుల కోసం పెట్టుబడులను సులభతరం చేయాలనే ఉద్దేశంతో, డీఎస్పీ మ్యూచువల్ ఫండ్, డిఎస్‌పి మల్టీ అసెట్ ఓమ్ని ఫండ్ ఆఫ్ ఫండ్స్ ప్రారంభాన్ని ప్రకటించింది. ఇది ఓపెన్‌ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ పథకం. ఈ న్యూ ఫండ్ ఆఫర్ ఎన్‌ఎఫ్‌వో ఫిబ్రవరి 5న ప్రారంభమై ఫిబ్రవరి 19న ముగుస్తుంది. విభిన్న పెట్టుబడులతో కొనసాగేందుకు పెట్టుబడిదారులకు ఈ ఫండ్ ఒక నిర్మితమైన మార్గాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ డ్రైవ్ శిక్షణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్, ఎలక్ట్రికల్ నాలుగో సంవత్సరం విద్యార్థులకు ఆన్ క్యాంపస్ డ్రైవ్‌ను శ్రీ సిటీలోని టి.హెచ్.కె.ఇండియా



ప్రయివేట్ లిమిటెడ్ నిర్వహించింది. ఆ సంస్థ హెచ్.ఆర్.దిలీప్‌గొంగి, జనరల్ మేనేజర్ డాక్టర్ ఎస్.పురుషోత్తం వారి కంపెనీ వివరాలను పిపిటి ద్వారా వివరించారు. ఈ డ్రైవ్‌లో 20మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కంపెనీలలో ఉద్యోగం పొందిన వారికి రూ.2.8లక్షల వార్షిక వేతనంతో పాటు ఆపరేటర్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగం ఇవ్వనున్నారని వర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎండి తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంలో కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చంద్రమౌళి, మెకానికల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.పూర్ణచంద్రశేఖర్, ఇఇఇ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం చెక్కు అందజేత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** వీసి ఆచార్య కె.గంగాధరరావు న్యాయ విభాగం అధ్యాపకులు అభిలాష్ గోపీ నాథన్‌కు బుధవారం గౌరవ పారితోషకం అందజేశారు. వర్సిటీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లీగల్ స్టడీస్ విభాగం అధ్యాపకులు గోపీ నాథన్ కొద్ది నెలలుగా పీజీ



పూర్తి చేసిన విద్యార్థులకు యూజీసి నెట్ అర్హత పరీక్షకు ధర్మపీఠం ఆధ్వర్యంలో ఉచిత ఆన్‌లైన్ శిక్షణా తరగతులు అందజేశారు. ఈ తరగతులను వర్సిటీ విద్యార్థులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది సద్వినియోగం చేసుకున్నారు. ఇందుకు ప్రతిఫలంగా గోపీ నాథన్‌కు ధర్మపీఠం నిర్వాహకులు వీసి గంగాధరరావు చేతుల మీదుగా అందజేసి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు నుంచి వచ్చే స్వచ్ఛంద సహకారం భవిష్యత్ తరాలకు ఎన్నెన్నో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. ఈ సందర్భంలో ధర్మపీఠం అధ్యక్షులు శెట్టిపల్లి శశికిరణ్, ఉపాధ్యక్షురాలు తాళ్ళూరి ప్రహర్షిత, సహాయ కార్యదర్శి యర్రంశెట్టి శ్రీనివాస్, అధ్యపకులు డా.ఎస్.చంద్రశేఖర్, కార్యదర్శి సంపతి సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# మాస్సె డైనస్టార్ కాంటెస్ట్ సీజన్ 3ను ప్రారంభించిన టాఫే

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** పాథమిక స్థాయిలోని నైపుణ్యం మరియు గ్రామీణ వ్యవస్థాపకతను విజయవంతంగా ప్రతిబింబించిన రెండు అత్యంత విజయవంతమైన సీజన్ల స్ఫూర్తితో, ప్రపంచంలోని ప్రముఖ ట్రాక్టర్ తయారీ సంస్థలలో ఒకటైన టాఫే ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్ మెంట్ లిమిటెడ్, అలాగే భారతదేశపు ప్రతిష్టాత్మక మాస్సె పెర్గూసన్ ట్రాక్టర్ల తయారీదారు, ఈ రోజు మాస్సె డైనాస్టార్ కాంటెస్ట్ 2026 సీజన్ ప్రారంభాన్ని ప్రకటించింది. టాఫే నిర్వహిస్తున్న మాస్సె డైనస్టార్ సీజన్ 3, ఇప్పటివరకు నిర్వహించిన వాటిలో అతిపెద్ద ఎడిషన్‌గా రైతులు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, స్టార్టప్‌లు మరియు గ్రామీణ మార్పుకు దోహదపడే వారిని శక్తివంతం చేసే జాతీయ స్థాయి ఆవిష్కరణ వేదికగా రూపుదిద్దుకుంది.

# కళాశాల ఉపాధ్యక్షులు చలపతిరావుకు సతి వియోగం

## -నివాళులర్పించిన కళాశాల పాలకవర్గం

**పెదనందిపాడు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ పాలకవర్గ ఉపాధ్యక్షులు మందడి చలపతిరావు ధర్మపత్ని మందడి భాగ్యలక్ష్మి ఆకస్మిక మరణం పట్ల చింతిస్తూ బుధవారం పెదనందిపాడు ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ పాలకవర్గం తరపున వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపము తెలియజేసినారు. బుధవారం సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలో ఉన్న భాగ్యలక్ష్మి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలపాలకవర్గ సెక్రటరీ కరెస్పాండెంట్. విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్.లావు రత్తయ్య .పాలకవర్గ సభ్యులు నర్రా వీరయ్య . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. పలువురు స్టాఫ్ మెంబెర్స్, నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ, ట్రెజరర్ లావు ఆదిశేషయ్య మందడి చలపతి కుటుంబ సభ్యులకు పాలకవర్గం తరుపున తమ సంతాప సందేశాన్ని తెలియజేసినారు.

# నేటి నుండి విజ్ఞాన్ మహోత్సవ్-2కే26

**-ముఖ్య అతిథిగా ప్లేబ్యాక్ సింగర్ డాక్టర్ కొమాండూరి రామాచారి**
**-విజేతలకు రూ.15లక్షలకు పైగా నగదు బహుమతులు**
**-80కిపైగా ఈ వెంట్ల నిర్వహణ**

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయస్థాయిలో నిర్వహించనున్న మరో అతిపెద్ద యూత్ ఫెస్టివల్ విజ్ఞాన్ మహోత్సవ్-2కే26కు సన్నాహాలు పూర్తయ్యాయని వర్సిటీ ఇంచార్జి వీసి





ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ బుధవారం తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మూడురోజులపాటు ఈ ఉత్సవం జరుగుతుందన్నారు. ఈ మహోత్సవ ప్రారంభ వేడుకలకు ఇండియన్ ప్లేబ్యాక్ సింగర్, కంపోజర్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కొమాండూరి రామాచారి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. 7వ తేదీ ముగింపు వేడుకలకు 2025ఏసియన్ చాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. మహోత్సవ్ రెండో రోజున ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ దీక్షిత్ శెట్టి సందడి చేస్తారని ప్రకటించారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మందికిపైగా విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. పోటీల విజేతలకు మొత్తం రూ.15లక్షలకు పైగా నగదు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా విజ్ఞాన్ మహోస్తవ్ ఇప్పటికే జాతీయస్థాయిలో ఒక విశ్వసనీయ బ్రాండ్‌గా గుర్తింపు పొందిందని తెలిపారు.

**80కిపైగా ఈవెంట్ల నిర్వహణ::**

విజ్ఞాన్ మహోత్సవ్‌లో మొత్తం 80కిపైగా ఈవెంట్లు నిర్వహించనున్నారు. స్పోర్ట్స్ ఫీట్ విభాగంలో పారా స్పోర్ట్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్, యోగా, పారా క్రికెట్, టెన్నికాయిట్, తైక్వాండో, పుట్‌బాల్,ఖోఖో, హాకీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్ అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదరిృంచడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి,సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం వంటి నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం లభిస్తుందన్నారు. దేశ్వాప్తంగా ఉన్న విద్యార్థు లందరూ ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# బీసీల స్వాతంత్ర్య పోరాటానికి నాంది బీసీ సింహగర్జన

**-బీసీలను వంచిస్తున్న తెదేపా,వైకాపా**
**- బిసిల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే**
**- ఈనెల 22న బిసి సింహ గర్జన**
**బిసివై అధినేత బోడె రామచంద్రయాదవ్**

**మంగళగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను దశాబ్దాలుగా మోసం చేస్తూ, వారి ఐక్యతను దెబ్బతీస్తున్న టీడీపీ, వైసీపీ పార్టీల రెండు నాల్కల ధోరణికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఉద్ఘాటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో, ఫిబ్రవరి 22న జరగనున్న చారిత్రాత్మక "బీసీ సింహగర్జన" మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవం, అధికారం కోసం జరిగే ఈ స్వాతంత్ర్య పోరాటంలో ప్రతి బీసీ బిడ్డ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీలపై ప్రేమ ఒలకబోయడం, అధికారంలోకి వచ్చాక వారిని అణచివేయడం ప్రధాన పార్టీలకు అలవాటుగా మారిందని రామచంద్రయాదవ్ విమర్శించారు. బీసీవై పార్టీ బీసీ సంఘాలతో



కలిసి డిసెంబర్ 11న బీసీల ప్రధాన సమస్యలపై చర్చించి, ప్రభుత్వానికి డిమాండ్లు సమర్పించినా, వాటిని పరిష్కరించాల్సింది పోయి, బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు, కుట్రపూరితంగా చీలికలు తెచ్చేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.విజయవాడగుంటూరు హైవేలో, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, "పూలేఅంబేద్కర్ ప్రాంగణం"గా నామకరణం చేసిన వేదికపై లక్షలాది మందితో జరగనున్న "బీసీ సింహగర్జన" ద్వారా ఐదు ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బీసీలపై జరుగుతున్న దాడులు, హత్యలపై కనీస స్పందన లేని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తక్షణమే "బీసీ రక్షణ చట్టం" అమలు చేయాలనేది మొదటి డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు. అమరావతిలో సేకరించిన 33 వేల ఎకరాల భూమిని చంద్రబాబు తన బినామీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని, 50 ఉన్న బీసీలకు అందులో వాటా ఎంత అని ప్రశ్నించారు. బీసీ పారిశ్రామికవేత్తలకు, కుల సంఘ భవనాలకు కనీసం వెయ్యి ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. నిర్వీర్యం చేయబడిన బీసీ కులాల కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, చేతివృత్తుల వారికి అండగా నిలవాలనేది తమ మూడో డిమాండ్ అని రామచంద్రయాదవ్ తెలిపారు. రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా కులగణన చేయాలనేది తమ నాలుగవ డిమాండ్ అని తెలిపారు. కులగణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44 రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని... ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదనేది తమ అయిదో డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు. మహాసభ కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితం కాదని, బీసీల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నామని రామచంద్రయాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన శ్రీకృష్ణుడుజాంబవతిల కల్యాణ మహోత్సవాన్ని యాదవ, మాదిగ దంపతులతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం, బీసీల ఆరాధ్య దైవాలైన రేణుక ఎల్లమ్మ, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, కాటమరాజు, వాల్మీకి మహర్షి, భగీరథ మహర్షి, జాషువా రుషి, భావనా రుషి, ధన్వంతరి, పోచమ్మ, వీరభద్ర స్వామి, శాలివాహన చక్రవర్తి, కాలవేలుడు, దేవన మహర్షి, నాగార్జునాచార్యులు, కనక మహర్షి, కౌండిన్య మహర్షి, త్యాగరాజు వంటి దేవతలకు, మహనీయులకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ తర్వాత, పొట్టి శ్రీరాములు, శ్రీకృష్ణదేవరాయలు, ఛత్రపతి శివాజీ, వడ్డె ఓబన్న, సుభాష్ చంద్రబోస్, దామోదరం సంజీవయ్య, తాండ్ర పాపారాయుడు, పూలే దంపతులు, చాకలి ఐలమ్మ, మాడపాటి హనుమంతరావు, బాబూ జగ్జీవన్ రామ్, భగత్ సింగ్, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మల్లాడి సత్యలింగ నాయకర్, గౌతు లచ్చన్న వంటి చారిత్రక పురుషులకు నివాళులు అర్పించడం జరుగుతుందని రామచంద్రయాదవ్ తెలిపారు.పోస్టర్ ఆవిష్కరణ అనంతరం, పార్టీలో నూతనంగా నియమితులైన వివిధ కమిటీల సభ్యులచే బోడె రామచంద్రయాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా పనిచేయాలని ఆయన నూతన నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# కూటమి ప్రభుత్వానికి పేరు వచ్చే విధంగా పనిచేద్దాం

**-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్**

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ఉద్యోగుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి ఉద్యోగులందరూ మద్దతుగా ఉండి కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళదామని



తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏపి జెఎసి అమరావతి నాల్గవ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మహాసభలో పాల్గొనేందుకు ప్రభుత్వం ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవుకు సంబంధించిన జీవోను విడుదల చేసిందన్నారు. ఇది ప్రభుత్వానికి ఉద్యోగులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అనంతరం నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్, వెంకట్రావు, స్థానిక తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 24మందికి ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళనరేంద్రకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడు తున్న వారికి ముఖ్యమంత్రి



సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధికి బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారన్నారు. అందువల్లే పేదల వైద్యానికి సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలన్నారు. చేబ్రోలు మండలంలోని శేకూరుపాలెం,శలపాడు, వడ్లమూడి, సుద్దపల్లి, వేంజడ్ల, నారాకోడూరు, గొడవర్రు, చేబ్రోలు,శ్రీరంగపురం గ్రామాలకు చెందిన 24మందికి రూ.10, 39,385అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే కూటమి ధ్యేయం

**-జడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు**

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. గోరంట్ల 47వ డివిజన్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. గత పాలకులు పాలలను, అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేశారన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి, సూరి, గోరంట్ల పీఏసీఎస్ ఛైర్మన్ ఘంటసాల సోమశేఖర్, రాజేష్, యక్కిట్ల శ్రీను, సుధాకర్, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భూమి స్వభావాన్ని బట్టి ఎరువులు వాడాలి

**-మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు**

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** రైతులు విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడకుండా భూమి స్వభావాన్ని బట్టి ఎరువులను వాడాలని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని గోళ్ళమూడిపాడు, దండమూడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం అపరాలు, జొన్న, మొక్కజొన్న పైర్లలో సస్యరక్షణాచర్యలు చేపటాల్లన్నారు. రసాయన ఎరువులను విచక్షణా రహితంగా వాడడం వల్ల భూమి



స్వభావం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులను వాడాలన్నారు. ప్రతి రైతు తాము వేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకుడిని కలిసి నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకుడు పి.మాణిక్యరావు, సిహెచ్ రూప, ఎంపీఈవో సింహాద్రి సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

# హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పునరుత్థాన పండుగలు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి4(ప్రబతవార్త):** హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ అద్వర్యంలో ఫిబ్రవరి 5,6,7,8 తేదీల్లో పునరుత్థాన పండుగలు నిర్వహిస్తున్నట్లు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ సాల్మన్ తెలిపారు. స్థానిక చెంచుపేట కొత్త ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డు (న్యూ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.




క్రైస్తవ, క్రైస్తవేతర విశ్వాసులకు ఏసుక్రీస్తు బైబిల్ లో పొందుపరిచిన అంశాలపై ప్రముఖ దైవసేవకులతో పరిచర్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేసిన తప్పులు పాపపుక్రియలు,చెడు దురాగతాల ప్రభావాలపై 18వ పునరుత్థాన పండుగలు ద్వారా విమోచన లభిస్తుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, నాయకులు, ఉద్యోగుల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దైవసేవకులు కారుమూరి జక్రయ్య,ఎన్.చిట్టిబాబు,ఎం. సంసోను, టి.దేవయ్య,డి. సురేష్ పాల్గున్నారు.

# సిఎంను దుషించిన కుటుంబాన్ని పరామర్శించటమా.?

**తెదేపా లీగల్ సెల్**

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 4(ప్రభాతవార్త):** సాక్షాత్తు ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషించి జైలు పాలైన వ్యక్తిని పరామర్శించడానికి ఒక మాజీ ముఖ్యమంత్రి రావడం సిగ్గుచేటని టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం ధ్వజమెత్తారు.బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ లీగల్ సెల్



నేతలు విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందుపల్లి రాజారాం మాట్లాడుతూ,ఒక మాజీ ప్రజా ప్రతినిధి,మాజీ మంత్రి అయ్యుండి నోటికి హద్దు అదుపు లేకుండా సభ్యసమాజం తల దించుకునేలా మాట్లాడిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించడానికి సాక్షాత్తు ఒక మాజీ ముఖ్యమంత్రి రావడం ఆక్షేపనీయమని అన్నారు.సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ, చంద్రబాబు ఏనాడు తన నోటితో ఎవ్వరిని తూలనాడిన వ్యక్తి కాదని, ఏనాడు చట్టాన్ని ధిక్కరించిన దాఖలాలు లేవని,అదే సందర్భంలో అధికారాన్ని తన వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోలేదని అటువంటి వ్యక్తిని నోటికొచ్చినట్టు మాట్లాడడం తగదని, పరామర్శించడానికి వచ్చిన వాళ్ల ముందు మీ నాయకుల నోళ్లు అదుపులో ఉండేలా చూడాలని హితవు పలికారు.టీడీపీ పట్టణ టిఎన్టియుసి అధ్యక్షులు అన్నం పిన్నారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్ పరామర్శ అంటే ప్రజలు నవ్వుకునే పరిస్థితి అని, ఎందుకంటే ఆయన ఓడిపోయినప్పటి నుండి ఆయన పరామర్శలు హంతకులను జైలులో పరామర్శించడం, గంజాయి కేసులతో బెయిల్ పై బయటకు వచ్చిన వారిని,రౌడీ షీటర్లను పరామర్శించ డానికి మాత్రమే వస్తారని జనం నవ్వు కుంటున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో మద్ది మల్లిఖార్జునరావు,ాళ్ళపల్లి అనిత,కోటా రమేష్, గౌడ్,కిషోర్, వేములపల్లి శ్రీనివాస్, పూర్ణ,శ్రీలక్ష్మి,బాలకృష్ణ తదితరులున్నారు.

# 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

**పెదనందిపాడు ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)** పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టడీ అవర్స్‌ను ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు జడ్పీహెచ్ఎస్



హైస్కూల్లో పదోతరగతి స్టడీ అవర్స్‌ను ఎంఈఓ ఆకస్మిక తనిఖీ చేసి పరీక్ష పేపర్లు పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల చేస్తున్నకృషిని ప్రశంసించారు. విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నజీర్ అహ్మద్. ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి . ఆనంద్ రామ్. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించు కోవాలి : ఏఓ

**కాకుమాను ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** ప్రతి రైతూ పంట నమోదు చేయించు కోవాలనీ మండల వ్యవసాయ అధికారి వి.సుధాకర్ అన్నారు.మండల పరిధి గరికపాడు, తెలంగాయ పాలెం గ్రామాల్లో పొలం పిలు స్తుంది కార్యక్రమం నిర్వహ్నించినట్లు ఏవో బుధవారం తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ పంట వేసిన ప్రతి రైతూ కూడా పంట నమోదు చేయించు కోవాలి అని తెలియచేశారు. పంట నమోదు చేయించుకోవటానికి ఈ నెల 4226చివరి తేదీ ,కనుక రబీ పంట వేసిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వి వి ఎ లు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలో కత్తెర పురుగుతో తీవ్ర నష్టం

**వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయబాబు**

**కొల్లిపర, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను ఆశించే కత్తెర పురుగు వలన తీవ్ర నష్టం ఏర్పడుతున్నదని తెనాలి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.విజయబాబు చెప్పారు.బుధవారం కొల్లిపర మండలంలోని చక్రాయపాలెం,చెముడుపాడు గ్రామాలలో




ఏర్పాటు చేసిన సమావేశంలో మొక్కజొన్న సాగులోని కత్తెర పురుగు యాజమాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ రెక్కల పురుగు ఆకుల మీద 100 నుంచి 200 గుడ్లు వరకు పెడుతుందన్నారు.గుడ్ల నుంచి వెలువడిన తొలి దశ లద్దె పురుగు పత్ర హరితాన్ని గోకి తినడం వలన ఆకులు పలుచగా తెల్లగా కనిపిస్తాయని చెప్పారు.తర్వాత దశ లద్దెపురుగు మొవ్వ లోపలకు ప్రవేశించి ఆకులను తింటాయన్నారు .మొవ్వ విచ్చుకున్నప్పుడు రంధ్రాలను వరుసగా చూడవచ్చునన్నారు.వీటిని షాట్ హోల్స్ అని రంధ్రాలు పెద్దగా ఉంటే విండోపెన్స్ అంటారని ఆయన వెల్లడించారు.ప్రత్యుత్పత్తి దశలో కత్తెర పురుగు కాండంలోకి ప్రవేశించడం వలన గింజలు తిని నష్టం కలిగిస్తుందన్నారు.ఈ పురుగు ఉనికిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టాలని రైతులకు సూచించారు.

**కత్తెర పురుగు నివారణ సస్యరక్షణ చర్యలు..**

గుడ్లు అధికంగా ఉంటే 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారీ చేయాలని విజయబాబు తెలిపారు.తొలి దశ గొంగళి పురుగులను నివారించేందుకు క్లోరిపైరిఫాస్ 500 మి.లీ లేదా క్వినాల్‌ఫాస్ 400 మి.లీ ఎకరానికి పిచికారీ చేయాలని చెప్పారు.ఒకే ప్రాంతంలో ఉన్న రైతులు ఒకే సమయంలో మొక్కజొన్న విత్తుకోవాలని ఆయన తెలిపారు.కత్తెర పురుగు ఉధృతి అధికంగా ఉంటే గ్రీన్ లేబుల్ పురుగు మందులైన ఇమామెక్టిన్ బెంజోయేడ్ 5 శాతం ఎస్.సి 80 గ్రాములు ఎకరాకు లేదా స్పైనోసాడ్ 45 శాతం ఎస్‌సి 60 మి.లీ పిచికారీ చేసుకోవాలన్నారు. పెద్ద లార్వాలు కనిపిస్తే విషపు ఎర్రను మొవ్వల్లో వేసుకోవాలని ఆయన తెలియజేశారు.విషపు ఎరలను 10 కేజీల తవుడు,2 కిలోల బెల్లం,250 గ్రాముల థాయోడికార్బ్ లేదా 500 ఎంఎల్ క్లోరిఫైరిఫాస్ కలిపి చిన్న ఉండలు చేసి మొవ్వ లోపల పడేలా వేసుకోవాలని ఆయన సూచించారు.కొల్లిపర మండల వ్యవసాయశాఖ అధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పంట నమోదు సిబ్బంది సమాచారం మేరకే వివరాల సేకరణకు రైతుల ముంగిటకు వస్తారని తెలిపారు.పంట నమోదు చేయించుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయని రైతులు గ్రహించాలన్నారు.ఈ సమావేశంలో వీఏఏ నాగలక్ష్మి,రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపారసు మేరకు ఎరువులు వాడాలి

**-మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని**

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** మొక్కజొన్న, జొన్న రైతులు వ్యవసాయాధికారులు, శాస్త్ర వేత్తల సిఫారసు మేరకు ఎరువులను వాడాలని మండల వ్యవసా యాధికారి



ప్రియదర్శిని సూచించారు. చేబ్రోలు మండల పరిధిలోని గొడవర్రు, గుండవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని రైతులకు సూచనలు చేస్తూ అపరాల పైర్లు తొలి దశలో ఒక తేలికపాటి తడి ఇచ్చి ఆ తేమలో కలుపు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. 30రోజుల దశలో తెల్లదోమ నివారణకు అసీటమప్రిడ్ ఎకరాకు 60గ్రాములు, పిప్రోనిల్ ఎకరాకు 300మి.లీ.పిచికారి చేయాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం ఎక్కువైనట్లయితే భూమి భౌతిక లక్షణాలను కోల్పోయి భూ సారము దెబ్బతింటుందన్నారు. రాబోయే తరాలకు పంటలు పండకుండా పోయే అవకాశం ఉందన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించు కోవడంతోపాటు ఈకెవైసి చేయించు కోవాలన్నారు. సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకుడిని కలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్

**కాకుమాను ఫిబ్రవరి4,(ప్రభాత వార్త :** ..ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్థానిక నన్నపనేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాకుమాను నందు ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు భాస్కర్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమం లో పంజాబీ భాష ను, పంజాబీ పాటలను నేర్పించి ప్రదర్శిం చారు. సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు భాస్కర్ మాట్లాడుతూ భారత దేశంలో ఎన్ని మతాలు, ఎన్ని కులాలు, ఎన్ని ఆచారాలు,



ఎన్ని సాంప్రదాయాలు ఉన్నప్పటికీ భారత దేశంలో అందరూ కలిసి మెలిసి సోదరభావంతో ఉన్నారని,అదే భిన్నతంలో ఏకత్వం అని ఉద్ఘాటించారు.పంజాబీ భాషలో విద్యార్థులు చెప్పిన మాటలు, పాడినపాటలు, వేసిన నృత్యాలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలి

**-డాక్టర్ అనూరాధ మంచికంటి**

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచుకోవడం చాలా ముఖ్యమని రమేష్ హాస్పటల్ వైద్యురాలు డాక్టర్ అనూరాధా మంచికంటి సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో క్యాన్సర్ వ్యాధిపై జరిగిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. క్యాన్సర్ కారకాలకు ప్రజలందరూ దూరంగా ఉండాలన్నారు. ధూమపానం, మద్యం సేవించడం మానేయడం,పండ్లు, కూరగాయలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయాయం చేయడం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలను చాలా వరకు తగ్గించుకోవచ్చన్నారు. చర్మ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు ఎండలో వెళ్ళినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ వాడాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు(మామోగ్రామ్, పాప్‌స్మెర్, మొదలైన)వి చేయించుకోవాలన్నారు.సానుకూల దృక్పథం, మంచి జీవనశైలి అలవాట్లు క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సు అధ్యక్షత వహించిన లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువ మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, వారిలో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతోనే అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. అందుకు రమేష్ హాస్పటల్‌వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వ్యాధులు సంక్రమించాక బాధపడడం కంటే, అవి రాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రలు పాటించడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అనుబంధ క్లబ్‌లు, వాసవిక్లబ్, వనితాక్లబ్, కపుల్స్‌క్లబ్, చాణక్యస్కూల్, సాయి ఆదర్శస్కూల్ సిబ్బంది, పిల్లలు మహిళాక్లబ్ నాయకురాళ్ళు మన్నవ అనసూయాదేవి, పి.మోహనలక్ష్మి, పి.నిర్మలాదేవి, కె.విజయలక్ష్మి, సులోచన, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ దివ్యశ్రీ పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కొర్నెపాడు గ్రామంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించే అవకాశం ఉందని తెలిపారు ఆధునిక వైద్య సాంకేతికత అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ చికిత్స మరింత సులభమైందని పేర్కొన్నారు. ధూమపానం, మద్యపానం, నిలువ ఉన్న



పచ్చళ్ళు, ఫ్రిజ్‌ల్లో ఎక్కువ రో జులు నిలువ ఉంచిన ఆహర పదార్థాలు, బేకరీ ఫుడ్‌లు, ఐస్‌క్రీమ్స్. కూల్‌డ్రింక్స్, తదితర వాటిని విరివిగా వాడటం వల్ల కాన్సర్ వ్యాధికి గురవుతారని తెలిపారు. ఆకుకూరలు, కాయకూరలు, పాలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ లాంటి వ్యాధులకు గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. శరీరంలో ఎక్కడైనా కణజాలం అవసరం లేకుండా విపరీతంగా పెరిగిపోవటమే క్యాన్సర్ అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ సుశీల, పిహెచ్ఎన్ లక్ష్మీ కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, హెచ్వి రత్న ప్రియ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

